హదీసు 40 الحديث

# ' పరదేశిగా వుండు '

عَنْ ابْن عُمَرَ ( رضي الله عنهما ) قَالَ: أَخَذَ رَسُولُ اللَّهِ ( ﷺ ) بِمَنْكِبِي، فَقَالَ: "كُنْ فِي الدُّنْيَا كَأَنَّك غَرِيبٌ أَوْ عَابِرُ سَبِيلٍ". وَكَانَ ابْنُ عُمَرَ رَضِيَ اللَّهُ عَنْهُمَا يَقُولُ: إذَا أَمْسَيْتَ فَلَا تَنْتَظِرْ الصَّبَاحَ، وَإِذَا أَصْبَحْتَ فَلَا تَنْتَظِرْ الْمَسَاءَ، وَخُذْ مِنْ صِحَّتِك لِمَرَضِك، وَمِنْ حَيَاتِك لِمَوْتِك.

رَوَاهُ الْبُخَارِيُّ [رقم: ٦٤١٦].

## పదాల విశ్లేషణ

مَنْكَبٌ 'మన్కబున్' :
భుజము

كَأَنَّكَ غَرِيبٌ 'క అన్నక ఘరీబున్' :
(పరదేశి) : ఎరుగేవారు ఎవరూ లేరు.

أَوْ 'అవ్' :
లేదా

عَابِرِ سَبِيْلٍ 'ఆబిరి సబీలిన్' :
(ప్రయాణికుడు) : ఆ ప్రయాణికుడు ఎవరైతే ప్రతి రోజు కొద్ది కొద్దిగా ప్రయాణం సాగిస్తుంటాడో చివరికి తన గమ్యాన్ని చేరుకుంటాడో.

إِذَا أَصْبَحْتَ 'ఇజా అస్బహ్‌త' :
ఉదయము చేసినప్పుడు : ఉదయములో ప్రవేశించినప్పుడు, ఉదయమనేది సూర్యవాలికకి ముందు.

وَ خُذْ مِنْ صِحَّتِكَ
'వ ఖుజ్ మిన సెహ్‌హతిక' :
ఆరోగ్య స్థితిలో అమలు చేయటాన్ని భాగ్యంగా భావించు.

وَ مِنْ حَيَاتِكَ
'వ మిన్ హయాతిక ' :
జీవితంలో అలాంటి అమలు చేయి ఏదైతే నీ కు మరణానతరము లాభము చేకూరిస్తుందో.

## అనువాదం

హ(జత్ ఇబ్నె ఉమర్ (رضي الله عنهما) కథనం: దైవ ప్రవక్త (ﷺ) నా రెండు భుజాలను పట్టుకొని అన్నారు:" ప్రపంచములో నీవు పరదేశిగా వుండు, లేదా ప్రయాణికుడిగా వుండు".

అయితే ఇబ్నె ఉమర్ (రజి) చెబుతుండేవారు: నీవు సాయింత్రము చేసినప్పుడు ఉదయం కోసం వేచి చూడకు. మరి నీవు ఉదయము చేసినప్పుడు సాయింత్రం కోసం వేచి చూడకు. నీ ఆరోగ్యాన్ని భాగ్యంగా భావించు నీ అనారోగ్యాని కంటే ముందు. ఇంకా నీ జీవనాన్ని నీ మరణాని కంటే ముందు.

---

పుస్తక సూచనలు

సహీహ్ బుఖారీ- 6416.

## హదీసు ప్రయోజనాలు

1. ఇహలోకం అనేది శాశ్వత నివాసం కాదు. దీనికై ఆధారం: " ప్రపంచములో నీవు పరదేశిగా వుండు, లేదా ప్రయాణికుడిగా వుండు".

2. గురువు చేసిన పని: శిష్యుడు అటు ఇటు తిరిగి చూడకుండా గురువు చెప్పే మాటని శ్రద్ధగా వినటానికి. దీనికి ఇబ్నె ఉమర్(رضي الله عنهما) చెప్పిన మాట: 'దైవ ప్రవక్త (ﷺ) నా రెండు భుజాలను పట్టుకున్నారు.

3. మరణానికై (కర్మలు)తయారు చేసుకోవాలి, దాని పట్ల భయ పడుతూవుండాలి. రెయింబవళ్ళు ఎప్పుడైన అది రావచ్చు.

4. సత్కార్యాల పట్ల తొందరపడాలి. మరణానికి మరియు అనారోగ్యానికి ముందే వయస్సును అవకాశంగా భావించాలి.

5. ఆశలు తగ్గించాలని ప్రోత్సా హించబడింది.

6. పరదేశితో పోలివున్నట్లుగా చెప్పి ప్రోత్సాహించబడింది.

7. అసభ్యకరమైన వాటి నుండి దూరంగా వుండాలి, ఎప్పుడైతే పరదేశిగా వుంటాడో ప్రజలు అతనిని ఎక్కువగా ఎరుగరు. దాని కారణంగా అసూయకు, శతృత్వానికి, అక్కస్సుకు, కపటానికి మరియు ఇబ్బందులకు, ఇంకా సృష్టికర్త నుండి దూరము చేసే మొదలైన వాటికి చాలా తక్కువగా గురవుతాడు.

8. హితోపదేశం చేయండి అని కోరక పోయిన సందర్భానుసారం మనమే ప్రారంభించ వచ్చు.

9. ఇహలోకం అతి త్వరగా అంతము వైపుకు పోతుంది.